పత్రికాప్రకటన కాకినాడ ఫిబ్రవరి 16, 2019.

ఈ నెల 27వ తేదీ నుండి మార్చి 18 వరకు జరిగే ఇంటర్మీడియేట్ పరీక్షలను పారదర్శకంగా పక్కా ప్రణాళిక నిర్వహించాలని జాయింట్ కలక్టరు-2 సిహెచ్.సత్తిబాబు సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.

శనివారంనాడు కాకినాడ కలక్టరేట్ జెసి-2 ఛాంబరులో ఇంటర్మీడియేట్ పరీక్షల నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా జెసి-2 సిహెచ్.సత్తిబాబు మాట్లాడుతూ ఈ పరీక్షల నిర్వహణకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. జిల్లాలో ఈ పరీక్షలకు 1,03,000 మంది విద్యార్థులు హాజరవుతారని 138 సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని జెసి-2 తెలిపారు. 27వ తేదీ నుండి ప్రారంభమయ్యే ఇంటర్మీడియేట్ పరీక్షలు ఉదయం 9-00గంటల నుండి 12-00గంటల వరకు జరుగుతాయన్నారు. బోర్డు ఆఫ్ ఇంటర్మీడియేట్ పరీక్షలకు 144 సెక్షన్, ఫ్లైయింగ్ స్కాడ్ ను ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని డిఆర్ఓకు సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేయాలని, పరీక్షా పత్రాలను పోలీస్ స్టేషన్ స్ట్రాంగ్ రూంలో భద్రపరచాలని ఆయన డి.ఎస్.పి కి సూచించారు. పరీక్షలకు అంతరాయం లేకుండ నిరంతరాయ విద్యుత్ సరఫరా చేయాలని ఎపిఇపిడిసిఎల్ ఎస్.ఇని ఆదేశించారు. విద్యార్థులను పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేర్చుటకు బస్సులను నడపాలని ఆర్టిసి ఆర్ఎమ్ కు జెసి-2 సూచించారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో త్రాగునీరు ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమీషనర్లకు ఆయన సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద వైద్యులు, సిబ్బంది, మెడికల్ కిట్స్, వాహనాలతో ఉండాలని డిఎమ్ అండ్ హెచ్ఓ తెలిపారు. పరీక్షా సమయంలో కేంద్రాల వద్ద ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని జెసి-2 ఆదేశించారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు ఉదయం 9-00గంటలకు ముందే హాజరుకావాలని విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఎటువంటి వదంతులు నమ్మవద్దని జెసి- 2 సిహెచ్.సత్తిబాబు తెలిపారు.టైంటేబుల్ జతచేయడమైనది.

ఈ కార్యక్రమంలో డిఎస్.పి రవివర్మ, డిఇఓ ఎస్.అబ్రహాం, బోర్డు ఆఫ్ ఇంటర్మీడియేట్ ఆర్ఐఓ టి.వెంకటేశ్వరరావు, హెచ్.పి.సి ఎమ్.సూర్యమోహన్, డిఇసి-3ఎమ్.శ్రీనివాస్, ఎపిఇపిడిసిఎల్ ,ఆర్టిసి, పోస్టల్ శాఖ అధికారులు, వైద్య, ఆరోగ్య శాఖ, మున్సిపాలిటీ, తదితరశాఖల అధికారులు పాల్గొన్నారు.

( సమాచార శాఖచే జారీ)